క్లుప్తంగా

భూమిపూజ

మానకొండూర్‌రూరల్: మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో కేజీబీవీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం భూమిపూజ చేశారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో డీఈఓ వీఎస్. జనార్దన్ రావు, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, నాయకులు ఓదెలు, రవీంద్రచారి, తిరుమల్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

ఎంపీడీవో కార్యాలయంలో 60 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీడీవో వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్‌కుమార్, నాయకులు దేవయ్య బాబురావు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ



హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో జరుగుతున్న వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలోని క్రీడాకారులకు గురువారం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ ముక్క రమేష్, వేల్పుల రత్నం, సాదుల రవీందర్, ఈశ్వర్ రెడ్డి, ప్రభాకర్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ప్రతాపరాజు, రమేష్, అనిల్, వినయ్, శ్రీనివాస్, రమేష్, వీరస్వామి, బండ శ్రీనివాస్ తదితరులున్నారు.

పుస్తెమెట్టెలు అందజేత

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ శివారు చొక్కాలపల్లె గ్రామ కరీంనగర్ డెయిరీ సభ్యుడు, పాడిరైతు చొక్కాల సంపత్ మంజుల కుమార్తె కీర్తి వివాహానికి గురువారం డెయిరీ గ్రామ చైర్మన్ జాగిరి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు పుస్తెమెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో డెయిరీ సూపర్‌వైజర్ ధనుర్బాన్, కార్యదర్శి న్యాలపట్ల శంకర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గన్నేరువరం: గన్నేరువరం మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జె. నరేందర్‌ను గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు న్యాత సుధాకర్, గన్నేరువరం గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్, బద్దం రమణారెడ్డి, బూర శ్రీనివాస్, తదితరులున్నారు.

శ్రీమానసాదేవి ఉత్సవాలు ప్రారంభం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామంలో శ్రీమానసాదేవి ఆలయ సప్తమ వార్షికోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు పెండ్యాల అమర్నాథ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాముహిక హోమం వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదం అందజేశారు. ఈసందర్భంగా అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు బద్దం చిన్న నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

డ్రోన్ నిర్వహణపై విద్యార్థులకు శిక్షణ

హుజూరాబాద్: మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు డ్రోన్ శిక్షణ ఇచ్చేందుకు ఏరోవిజన్ డ్రోన్ ల్యాబ్ సంస్థ ప్రతినిధులు గురువారం కళాశాల యాజామాన్యంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. వివరాలను కళాశాల సెక్రెటరీ, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఏఐసీటీఈ రూ.50 లక్షల ఆర్థికసాయంతో గ్రామీణ యువతకు డ్రోన్ శిక్షణ ఇచ్చేందుకు ఏరో విజన్ డ్రోన్ ల్యాబ్‌లపై అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. దేశవ్యాప్తంగా 31 కళాశాలలను ఎంపిక చేయగా అందులో కిట్స్ కళాశాల ఒకటని తెలిపారు. శిక్షణ ద్వారా విద్యార్థులకు డ్రోన్ నిర్వహణ, విధానంపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె. శంకర్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఇంద్రనీల్, డ్రోన్ ల్యాబ్ ఇన్‌చార్జి డాక్టర్ ఎం.వి సతీష్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అరకొర వేతనం.. అదనపు పని భారం

- పది క్లస్టర్లకు ముగ్గురు డాటా ఎంట్రీ ఆపరేటర్లు
- ఏడు క్లస్టర్ల భారం ముగ్గురిపైనే



చిగురుమామిడి మండల పరిషత్ (ఇన్‌సెట్లో) డాటా ఎంట్రీలో నిమగ్నమైన ఆపరేటర్ (ఫైల్)

చిగురుమామిడి: మండలంలో 17 గ్రామ పంచాయతీలుండగా అధికారులు పది క్లస్టర్లుగా విభజించారు. పది క్లస్టర్లకు ముగ్గురు డాటా ఎంట్రీ ఆపరేటర్లు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించినప్పటికీ పనిభారంతో అవస్థలు పడుతున్నారు. వేతనాలు మూడు నెలలకోసారి వస్తుండటంతో తక్కువ వేతనం సరిపోక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పది క్లస్టర్లలోని జీపీ రికార్డులను ఆన్‌లైన్ చేసేందుకు కంప్యూటర్లను సరఫరా చేశారు. ముగ్గురు కలిసి పది క్లస్టర్లకు ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు.2015 జనవరిలో అవుటుసోర్సింగ్ పద్ధతిలో నియామకమైన వీరికి కనీస వేతనాల్లేవు ఒక ఆపరేటరు ఒక క్లస్టర్‌లో మాత్రమే విధులు నిర్వర్తించాలి కానీ వీరు మూడేసీ క్లస్టర్లలో పనిచేస్తున్నారు. జీపీలకు సంబంధించి ట్యాక్స్, నాన్‌ట్యాక్స్ వివరాలను ఆన్‌లైన్ చేయాలి కానీ మండల పరిషత్ అధికారులు వీరికి అదనపు బాధ్యతలు ఆసరా పెన్షన్ల నమోదు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ దరఖాస్తుల ఆన్‌లైన్, దీపం, హరితహారం పథకాల కింద వచ్చే దరఖాస్తుల ఆన్‌లైన్, స్వచ్ఛభారత్ మిషన్, నగదుర హిత లావాదేవీల నమోదు, ఒంటరి మహిళల పింఛన్ల నమోదు, ఇతరత్రా పనులు చేయిస్తున్నారు. పనిభారం ఉన్నా అందుకు తగ్గవేతనం రావడంలేదని వాపోతున్నారు. ప్రస్తుతం రూ.22 వేల వేతనం పొందుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి గ్రామపంచాయతీని డిజిటలైజేషన్ చేయాలనే సంకల్పంతో అప్పటి ప్రభుత్వం జీపీలకు కంప్యూటర్లు సరఫరా చేసింది. గత సర్పంచులు పట్టించుకోకపోవడంతో కంప్యూటర్లు మూలనపడ్డాయి. దీంతో క్లస్టర్ గ్రామాల్లో విధులు నిర్వర్తించాల్సి ఉన్నప్పటికీ మండల పరిషత్‌లో పనిచేస్తున్నారు. పంచాయతీలకు ప్రభుత్వం సరఫరా చేసిన కంప్యూటర్లు పాడైపోతున్నాయని, ప్రజాధనం వృథా అవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించి కేటాయించిన చోటనే పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్లస్టర్ గ్రామాల్లో సౌకర్యాలు లేవు



ఆపరేటర్లు క్లస్టర్ గ్రామాల్లో పనిచేయాల్సి ఉన్నప్పటికీ అక్కడ కంప్యూటర్లు చెడిపోయాయి, అలాగే నెట్ సౌకర్యంలేక మండల పరిషత్‌లో పనిచేస్తున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు పట్టించుకోకపోవడంతో మూడు క్లస్టర్ల కంప్యూటర్లు మండలపరిషత్‌లో ఉన్నాయి, మరో మూడు గ్రామాల్లో ఉండగా మిగిలిన నాలుగు పూర్తిగా పాడైపోయాయి. ఆపరేటర్లు వారికి కేటాయించిన క్లస్టర్ గ్రామాల రికార్డులతోపాటు జీపీల ఆదాయ వ్యయాలు, మండలపరిషత్ సమాచారాన్ని ఆన్‌లైన్‌చేస్తున్నారు.

– రాజశేఖర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి, చిగురుమామిడి

డ్రగ్స్ నిర్మూలనపై మహిళా సంఘాల ర్యాలీ



ఇందుర్తిలో జేఏసీ నాయకులు, మహిళల ర్యాలీ

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి, ఓగులాపూర్, నవాబుపేట్ గ్రామాల్లో గురువారం జేఏసీ, ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ మత్తులో యువత ఎలా చెడిపోతున్నారో అనే అంశాన్ని ఆయా గ్రామాల కూడళ్లలో సాంస్కృతిక కళాకారులు పాటల రూపంలో వినిపించారు. జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్‌బారిన పడకుండా పిల్లలను కాపాడుకునే బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ ద్యాగల సారయ్య, ఐకేపీ ఏపీఎం ఎం సంపత్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గాదె రఘునాథరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతపూల నరేందర్, సీసీ వెంకటేశ్వర్లు, మహిళా సంఘాలు, సీఏలు, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, గ్రామ పంచాయతీల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు మంజూరు చేయండి



వేడుకుంటున్న కరీంపేట మహిళలు

శంకరపట్నం: ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కరీంపేట గ్రామానికి చెందిన పది మంది నిరుపేదలు అధికారులను వేడుకున్నారు. ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నామని, గ్రామసభలో పేర్లు ఉన్నాయని, ఇందిరమ్మ కమిటీ జాబితాలో పేర్లు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇళ్లు వత్తయని సంబరపడ్డాం, ఏళ్లుగా రేకుల షెడ్డు, పూరి గుడిసెల్లో ఉంటున్నాం, అధికారులు రీసర్వే చేయాలని కోరారు.

అర్హులకే కేటాయించాలి

వీణవంక: ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే కేటాయించాలని పీఏసీఎస్ డైరెక్టర్ కట్కూరి మధుసూదన్‌రెడ్డి అన్నారు. కొన్ని గ్రామాల్లో అనర్హులకు కేటాయించినట్టు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారని, దీనివల్ల అర్హులకు అన్యాయం జరుగుతోందని అధికారులు సమగ్ర విచారణ జరుపాలన్నారు. మండలంలోని ఘన్ముక్కుల గ్రామంలో గురువారం మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



శంకరపట్నం: మండలంలోని ముత్తారం సీతారామచంద్రస్వామి గుట్టపై వేదపండితులు గురువారం చిమిరాల బాలాజీచార్యులు, రాఘవాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కల్యాణ వేడుకలకు ముత్తారం, ఏరడపల్లి గ్రామస్తులతోపాటు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు తరలివచ్చారు.

ప్రాచీన కళలను భవిష్యత్ తరాలకు అందించాలి

తిమ్మాపూర్: తెలంగాణ కళలకు పుట్టినిల్లు. ప్రాచీన కళలు, సంస్కృతి, సంప్రదాయాలు జీవన శైలిని ప్రతిబింబిస్తాయని, టీవీ, మొబైల్‌ఫోన్లు, ఇంటర్నెట్ వచ్చాక నాటి కలలకు ఆదరణ కరువైందని మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పొన్నం అనిల్‌గౌడ్ అన్నారు. ప్రాచీన కళలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. గ్రామానికి చెందిన 15 మంది చిడుతల రామాయణ కళాకారులు గురువారం ప్రపంచ రికార్డు ప్రదర్శనలో పాల్గొనేందుకు వెళ్తుండగా వారికి అవసరమైన వస్తువులు, ఇతర సామగ్రికి సొంతంగా అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 600 మంది కళాకారులు పాల్గొనే ప్రదర్శనలో మన్నెంపల్లి గ్రామ కీర్తిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. శ్రీచెన్నకేశవ కళాకారుల సంఘం అధ్యక్షుడు నాంపల్లి శంకరయ్య పంతులు రావుల మల్లేశం ఆధ్వర్యంలో కళాకారులు వెళ్తుండటం గర్వకారణమన్నారు. కళాకారుల సంఘం సభ్యులు దుర్గం జంపయ్య, తిరుపతి, కనకయ్య, రాజ్‌కుమార్, మల్లేశ్, శ్రీనివాస్, ఎల్లయ్య, భూమలింగం, బాల య్య, రాజయ్య, అంజయ్య, తిరుపతి రెడ్డి, సంపత్, మల్లేశం, శ్రావణ్, కిషోర్, సంపత్, రాములు, మొండయ్య, చంద్రమౌళి, వేణు, సది, వేణుమార్, సద య్య, నిరంజన్, రమేశ్, సమ్మయ్య, లక్ష్మయ్యలున్నారు.

విజయవంతం చేయాలి

కరీంనగర్: దేశవ్యాప్తంగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను భవన నిర్మాణ కార్మికులు విజయవంతం చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి వట్టి జగదీశ్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని టవర్‌సర్కిల్ లేబర్ అడ్డా వద్ద సమ్మె పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల మీద కక్షపూరితంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకవచ్చిందని, ఈ లేబర్ కోడ్‌ల వల్ల భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులు పూర్తిగా లేకుండా పోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లారెడ్డి, పొతూరి లింగారెడ్డి, రాజు, నాంపల్లి, శ్రీనివాస్ ఆశీర్వాదం సుధాకర్, కొమురయ్య, సంపత్, రాజయ్య, సదానందం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ సంఘం ర్యాలీ

కరీంనగర్‌స్పోర్ట్స్: పహల్గాం ఉగ్రవాదుల దాడికి ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్న సందర్భంగా గురువారం కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలోని రచ్చబండ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జయహో భారత్.. జయహో త్రివిధ దళాలు అంటూ నినదించారు. సంఘం అధ్యక్షుడు నాంపల్లి నాగన్న, కార్యదర్శి ఎస్ శ్యాంసుందర్, కోశాధికారి టి.బుచ్చన్న, దేవసాని రమేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు



శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెం గ్రామంలో ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. పోలీసుల కథనం ప్రకారం.. లారీ గుజరాత్ నుంచి చేపలదాణాతో రాజమండ్రి వెళ్తోంది. గురువారం ఉదయం చిరుజల్లులు కురవడంతో వంకాయగూడెం వద్ద రోడ్డుపక్కన లారీ నిలిపి డ్రైవర్ టైర్లు పరిశీలిస్తున్నాడు. ఈ క్రమంలో వరంగల్ వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు లారీని వెనకనుండి ఢీకొంది. బస్సు ముందు భాగం దెబ్బతినగా, 52మంది ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. వారిని మరో బస్సులో వరంగల్‌కు పంపించారు. ఘటనాస్థలాన్ని ట్రైనీ ఎస్సై సుమన్ రెడ్డి పరిశీలించారు.

బాధ్యతలు స్వీకరణ

కరుణాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తిరుమల్‌గౌడ్‌ను ఐజీపీ మల్టీ జోన్ -1కు బదిలీ అయ్యారు. సీఐడీ విభాగంలో పనిచేసిన కరుణాకర్ హుజూరాబాద్‌కు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు అందరి సహకారంతో ముందుకెళ్తానన్నారు.

నియామకం



రాజేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

చొప్పదండి: వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ చొప్పదండి డివిజన్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన గుర్రం రాజేందర్‌రెడ్డిని నియామకమయ్యారు. ఈ మేరకు గురువారం చొప్పదండిలోని పార్టీ కార్యాలయంలో రాజేందర్ రెడ్డిని కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు రాజేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లో అధికారులు, రైతులతో కలిసి వ్యవసాయంలో సాంకేతికతపై అవగాహన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మునిగాల సుధాకర్‌గౌడ్, ముద్దం తిరుపతిగౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం చొప్పదండి అధ్యక్షుడిగా మహేందర్


చొప్పదండి: మున్నూరుకాపు సంఘం చొప్పదండి మండల అధ్యక్షుడిగా కొలిమికుంటకు చెందిన మల్యాల మహేందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పట్టణంలోని వరలక్ష్మి గార్డెన్‌లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించగా నియోజకవర్గ బాధ్యులు ఎన్నికలను నిర్వహించి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మునిగాల తిరుపతి, కొత్త హనుమాన్లు, ప్రధాన కార్యదర్శిగా అమిరిశెట్టి వెంకటేశ్, సంయుక్త కార్యదర్శిగా పబ్బ శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఉప్పు కరుణాకర్, కటకం లక్ష్మయ్య, గాండ్ల విజయ్, జిల్లాల విజయ్, బచ్చు నర్సయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గాండ్ల లక్ష్మణ్, పుల్కం నర్సయ్య, కోల ప్రభాకర్, మడ్లపల్లి శ్రీనివాస్, తోట కృష్ణ, జక్కయ్య, అశోక్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి



చిగురుమామిడి: మండలంలోని చిన్నములకనూర్ గ్రామంలో పిడుగుపాటుకు పాడి గేదె మృతి చెందింది. రోజు మాదిరిగానే వ్యవసాయభూమి వద్ద పశువుల పాక ఎదుట బుధవారం సాయంత్రం గేదెను కట్టేసి వచ్చానని, గురువారం ఉదయం వెళ్లిచూడగా గేదె మృతి చెందిందని బాధితురాలు పైడిపెల్లి లక్ష్మి తెలిపింది. గేదె విలువ దాదాపు రూ.80 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంది.

3.6 కిలోల కణతి తొలగింపు



కణితిని చూపిస్తున్న డాక్టర్

జమ్మికుంట: కడుపు నొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాలి కడుపులో నుంచి 3.6కిలోల కణతి డా.కార్తీక్‌రెడ్డి తొలిగించారు. హుజూరాబాద్ మండలం వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన వృద్ధురాలు కడుపు నొప్పితో పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేరింది. డాక్టర్ కార్తీక్‌రెడ్డి వైద్య పరీక్షలు చేసి కణతి ఉన్నట్లు గుర్తించాడు. ప్రాణానికి ప్రమాదమని తక్కువ ఖర్చుతో అరుదైన శస్త్రచికిత్స చేసి కణతి తొలిగించారు. కుటుంబ సభ్యులు డాక్టర్, హాస్పిటల్ యాజమాన్యం, వైద్యబృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఇండ్ల మధ్య దారి పక్కన ఉన్న స్తంభం అడుగు భాగం తుప్పు పట్టింది. గాలి వీచినప్పుడు పడిపోతుందేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగకముందే ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వేణుగోపాల్, ఎంపీడీవో,చొప్పదండి
సెల్: 9951832435

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

పైపులైన్ లీకేజీకి మరమ్మతులు



సాక్షి స్పందన

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి–సుందరగిరి గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ లీకేజీకి సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 5న సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జేసీబీ సాయంతో లీకేజీ ప్రాంతంలో తవ్వకం పనులు చేపట్టారు. దీంతో వాహనదారులు, రెండు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎండిన చెట్లతో పొంచి ఉన్న ప్రమాదం



రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి నుంచి వెదిర గ్రామ పరిధిలోని కరీంనగర్–జగిత్యాల రహదారి పక్కన ఎండిచెట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు పడిపోతాయో తెలియదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఎండిపోయిన చెట్ల వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

ఆలయాల్లో నాయకుల పూజలు



కేశవపట్నం శివాలయంలో నాయకుల పూజలు



చొప్పదండి: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శంకరపట్నం: ఉగ్రవాదులపై ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మండలంలోని కేశవపట్నం శివాలయంలో బీజేపీ నాయకులు పూజలు చేశారు. మండలంలోని గద్దపాక ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ మాలధారణ భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనిల్, సమ్మిరెడ్డి, రాములు, సారయ్య ఉన్నారు.

చొప్పదండి: రాష్ట్రంలోని పాకిస్తానీయులను వెంటనే వారి దేశానికి పంపించేయాలని బీజేపీ మండల నాయకులు గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు మహేశ్, గట్టయ్య, అంజయ్య, కళ్లెం జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని మదర్సాల్లో నివసిస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన వారి వివరాలను సేకరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

ప్రొఫెసర్ సుజాతపై చర్యలు తీసుకోండి



సీపీ గౌస్ ఆలంకు ఫిర్యాదుచేస్తున్న బీజేపీ శ్రేణులు

కరీంనగర్‌టౌన్/ఎల్లారెడ్డిపేట: దేశాన్ని, సైనికుల సాహసాన్ని కించపరుస్తూ 'ఆపరేషన్ సిందూర్'ను ఎగతాళి చేసేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై చర్యలు తీసుకోవాలని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి గురువారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంకు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, లేకుంటే భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్టే అవుతుందని పేర్కొన్నారు. మాజీ మేయర్ సునీల్ రావు, బాస సత్యనారాయణరావు తదితరులు ఉన్నారు. సుజాతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళ మోర్చా ఎల్లారెడ్డిపేట మండల నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, జిల్లా కార్యదర్శి స్రవంతి, నాయకులు పాల్గొన్నారు.

తప్పిన పెనుప్రమాదం



అధిక సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్‌లో ధాన్యం లోడుతో వెళ్తున్న లారీకి విద్యుత్ వైర్లు తగలడంతో తీగలు తెగి రోడ్డుపై పడిపోయాయని స్థానికులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం లోడ్‌తో కరీంనగర్ వెళ్తుండగా సంఘటన జరిగింది. త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు రోడ్డుపై అధిక సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.